
# పండుగ

-బులుసు వేంకటేశ్వర్లు





"కంద పద్యంలో ఇలా ప్రతి ఐదో అక్షరం 'క' వచ్చేలా ఎవరైనా ఇంతవరకూ రాశారా?లేదు! నేను చూశాను! ఎవరూ రాయలేదు. నేనే రాశాను,సరే! తెలుగు భాష కృతయుగంలో లేదు. త్రేతాయుగంలో లేదు.ద్వాపరంలో ఉన్నట్టు ఆధారాలున్నా పద్యాలు రాసిన ఆధారాల్లేవ్! ఇంక కలిలో నన్నయ నుంచి నాదాకా ఇలాంటి పద్యం రాసిన వాడెవడూ లేదు. కనుక నేను'సర్వయుగ మహాకవి సమ్రాట్' బిరుదును పెట్టుకున్నాను. చెప్పండి!న్యాయమేనా??..."

సాహిత్య సభలో వేదికపై కవిగారు గడుసుగా ఉపన్యసిస్తున్నారు!! సభ్యులు...పాపం... వాళ్లా పదిమంది లోపే ఉన్నారు కక్కలేక.. మింగలేక...అవస్థలు పడుతున్నారు!

రామ్మూర్తి వాచీ చూసుకొన్నాడు! ఆరున్నర! ఇంకా అరగంట టైముంది. నడిచి వెళ్లాలిగా... అనుకుంటూ లేచాడు!! తలపోటు!! కాలం గడుస్తుంది గదా అని సభలోకి వెళ్లి కూర్చుంటే...ష్!! రామ్మూర్తి తన యాభై ఏళ్ల జీవితంలో చాలా జీవన్మరణ సమస్యలు ఎదుర్కొన్నాడు!!

తన జీవితం ఏమిటోగానీ ఎప్పుడూ అలల



## దాసరి మార్కు చిత్రాలు

ఈ మధ్య కాలంలో దాసరి మార్కు చిత్రాలు పూర్తిగా రావడం మానేశాయి. అయితే ప్రస్తుతం సినిమాల్లో కథల దృష్ట్యా చూస్తే మళ్లీ కుటుంబం, సంఘర్షణ, మానవతా విలువలు వున్న కథలకు మంచి రోజులు వస్తాయని అనిపిస్తుంది. దాసరి మార్కు చిత్రాలకు ఎప్పుడూ డిమాండ్ వుంటుంది. అయితే ట్రెండ్ మార్చి ప్రెజెంట్ ట్రెండ్‌లో సినిమాలు తీయాలనుకుంటేనే ప్రమాదం! మళ్లీ మరో 'బలిపీఠం' తరహా చిత్రం ఆశించవచ్చా?

---

మీది నావలాగే ఉంది!అయితే...మునిగి పోవడం ఎన్నడూ లేదు!!

'సైడ్!సైడ్!!' రిక్షావాడి అరుపులతో ఈ లోకంలో పడ్డాడు రామ్మూర్తి!!

మధ్యాహ్నం ఇల్లు వదిలి బైట పడుతుంటే పార్వతి అన్న మాటలు జ్ఞాపకం వచ్చాయి "ఏమండీ! పిల్లా,అల్లుడూ సాయంత్రానికే వస్తారు!తొందరగా ఇంటికి వచ్చేయండి! అమ్మాయికి ఏవైనా తీసుకురండి! అసలే ఒట్టి మనిషి కాదు..."

రామ్మూర్తి,పార్వతీలకు ఏకైక సంతానం పద్మ!! కుందనబ్బొమ్మ లాంటి పద్మ...తెలివి తేటల్లో కూడా ఫస్ట్!ఇంటర్ తరువాత చదివించే స్తోమత లేక... మంచి సంబంధం దొరికిందని పెళ్లి చేసేశాడు రామ్మూర్తి!! అల్లుడు జిల్లా కోర్టులో టైపిస్ట్!! అమ్మాయిని చూసి కానీ కట్నం లేకుండా పెళ్లి చేసుకొన్నాడు.

రామ్మూర్తికి ఎంతో ఆశ్చర్యంగా వుంది!! అప్పుడే పెళ్లి చేసి ఏడాది అయ్యిందా?? అమ్మాయి నీళ్లోసుకుని ఏకంగా పండక్కీ,పురిటికీ ఇంటికి వస్తోందంటే...ఆనందం..అవధులు దాటుతోంది.

రామ్మూర్తి నడుస్తున్నాడు!!

ఈ పాటికి మిల్లు అమ్మకం వ్యవహారాలు పూర్తి అయిపోయుంటాయ్!! ఫ్చ్!! 'నాయుడి మిల్లు'తో తనకు ఋణం తీరిపోయింది కాబోలు!!

'నాయుడి మిల్లు' అంటే సుమారు రెండు జిల్లాల్లో పెద్ద పేరు!! ధాన్యం రోజుకు వెయ్యి,పదిహేను వందల బస్తాలు ఆడే మిల్లు! లోడ్ తీసుకొచ్చే లారీలు...తిరిగి వెళ్లే లారీలు... కూలీలు...సుమారు పదెకరాల సిమ్మెంటు కళ్లంలో పసుపు చీర కట్టు కొన్న పెళ్లి కూతుళ్లలా మెరిసి పోయే ధాన్యం రాశులూ...మిల్లు శబ్దం ...ఓ..చాలా కోలాహలం!!

రామ్మూర్తి ఆ మిల్లు ప్రాంగణంలోకి సుమారు ఇరవైయేళ్ల క్రితం ప్రవేశించాడు!! రాత్రీ పగలూ మిల్లు కోసమే పని చేశాడు!!ఇవతల లెక్కలు రాసుకోవడం దగ్గర్నుంచి,అవతల పని పురమాయింపులూ...పన్నులు కట్టడం...మిషన్ల రిపేర్లూ...కళాసీల్ని తన చేతిలో ఉంచుకోవడం అన్నీ...అన్నీ...రామ్మూర్తే!!

'నాయుడిదేంవుంది? నాయుడు రోజుకో-రెండ్రోజులకో వచ్చి గాజుగదిలో కూర్చొని... రామ్మూర్తి చెప్పే లెక్కలు వినడం...ఏదైనా సమస్యలుంటే...ఎమ్మెల్యేకో...ఎంపీకో...ఓ ఫోన్ కొట్టడం...సంతకం పెట్టి కావలసిన డబ్బు పట్టుకువెళ్లడం...ఇంతే...

మిల్లుకు సంబంధించిన పనులన్నీ రామ్మూర్తి చూసుకోవడమే

మిల్లులో గుమస్తాగా చేరాకే రామ్మూర్తికి పెళ్లయ్యింది. పార్వతి...ఒక్క మాటలో చెప్పాలంటే రామ్మూర్తికి మనసులో మనసు. సంసారాన్ని గుట్టుగా...పొదుపుగా లాక్కెళ్లడంలో గడసరి...

ఇరవైయేళ్లుగా మిల్లులో చక్రంలో చక్రంలా...తిరిగి...యజమానికి తల్లో నాలుకలా మసలుకొన్న రామ్మూర్తి జీవితంలో గత పదిరోజులుగా తుఫాన్ గాలిమోతలు వినిపిస్తున్నాయ్!!

నాయుడు మిల్లు అమ్మకం పెట్టాడు!! సినిమా రంగంలో పెట్టుబడి పెడతాడట!! మిల్లు అమ్మకం పెడతారని తెలిసిన వారం రోజుల్లోనే నాలుగు పార్టీలు వచ్చేయి కొనడానికి. నలభై లక్షల బేరంతో ముందుకొచ్చిన పాలకొల్లు షావుకార్లకు మిల్లు అమ్మేశాడు నాయుడు! మరో రెండ్రోజుల్లో రాతకోతలూ పూర్తి అయ్యేయి!

అమ్మకం వ్యవహారాలు జరుగు తున్నప్పుడు నాయుడు తనకు కబురు పెట్టలేదు... తానూ వెళ్లలేదు!!:


'వాళ్లు పెద్దవాళ్లు...తనతో వాళ్లకేం పని!!' అనుకొన్నాడు రామ్మూర్తి!


తాను ఇంతవరకూ మనసులో మల్లగుల్లాలు పడ్డాడే కానీ...పార్వతికి మాట మాత్రం చెప్పలేదు..కంగారు పడుతుందని!!

'జరిగేది జరక్క మానదు..కానీ...' అనుకొన్నాడు!! నిన్న...

వీధిలోకి బయల్దేరబోతుంటే కళాసీ రాములు ఇంటికి వచ్చాడు!

'అయ్యా!షావుకారు తమర్ని రేపు సాయంత్రం






మిల్లుకి ఓసారి రమ్మన్నాడు...కబురు చెప్పాడు రాములు!!

'తన ఎక్కౌంట్ సెటిల్ చేసేస్తారు కాబోలు...వాళ్లకి నమ్మకమైన వాళ్లను వాళ్లు తెచ్చుకొంటారు...మళ్లీ తాను బ్రతుకు తెరువుకి వెతుకులాడాలి...'అనుకున్నాడు రామ్మూర్తి!!

మిల్లు నిశ్శబ్దంగా...ఉంది! మెయిన్ రోడ్ నుంచి లారీలు నిల్చి ఉన్నాయ్!! కళాసీలు టీ దుకాణం దగ్గర వేళాకోళాలాడుకొంటూ నవ్వుకొంటున్నారు!

మిల్లుగేట్లోకి అడుగుపెట్టేసరికి...రామ్మూర్తిని చూసి కళాసీలందరూ దగ్గరికి వచ్చారు. 'ఏరా !బావున్నారా?'అన్నాడు రామ్మూర్తి!

'బాగున్నాం బాబూ! షావుకారు మీ కోసమే చూస్తున్నారు!ఎల్లండెల్లండి!!

వాకిట్లో మారుతీకారు హుందాగా నిలబడింది!! లోపలికి వెళ్లి ఆఫీసుకేసి చూడగా నాయుడి తల్లిదండ్రుల ఫోటో స్థానంలో..పద్మావతీ సమేత వెంకటేశ్వర స్వామి వారి వర్ణ చిత్రం విద్యుత్ కాంతులతో వెలుగుతూ వుంది!!

'నా పేరు రామ్మూర్తి అంటారు!' నమస్కారం పెట్టి పరిచయం చేసుకొన్నాడు. ఇంక ఏం మాట్లాడాలో తోచలేదు రామ్మూర్తికి!

"...రండి బాబూ! కూచోండి! మీ కోసమే చూస్తున్నా!! నా పేరు పెద్ది సెట్టి! మీకు పాలకొల్లులో ఆయిల్ మిల్లులున్నాయ్! కొడుకులు ఎదిగి వచ్చేరని వ్యాపారం చూసుకొంటారని ఈ మిల్లు కూడా కొన్నాను! మాకు ఈ వ్యాపారం కొత్త! నాయుడు మీ గురించి చెప్పాడు!మీకు ఏ లోటూ రానివ్వం! మునుపట్లాగే జాగ్రత్తగా చూసుకోండి!!...'

పెద్ది సెట్టికి సుమారు అరవైయేళ్లు ఉండొచ్చు! నిష్కల్మషమైన చూపులు...తెల్లని పంచె,లాల్చీ... కండువా...భక్తి పరుడు అని తెలియపరిచే సన్నని నామాలు!!

రామ్మూర్తి అట్లాగే అన్నట్లు తలాడించి మరోసారి చేతులు జోడించాడు!

"రేపు సాయంత్రం నాలుగ్గంటలకు మంచిదట! ఈ లోపున మా ఆడాళ్లొ వస్తారు!పంతులుగారికి కబురెట్టండి!పూజ చేసి మిల్లు తిప్పుదాం!ఇదిగో!ఇది ఉంచండి" అంటూ మూడు అయిదు వందల నోట్లు రామ్మూర్తి చేతిలో పెట్టాడు పెద్ది సెట్టి!!

అమ్మకం వ్యవహారాల్లో కనీసం తనతో ఒక మాట చెప్పక పోయినా...కొత్త యజమాని దగ్గర తన గురించి నాలుగు మంచి మాటలు చెప్పినందుకు రామ్మూర్తి మనసులోనే నాయుడికి నమస్కరించు కొన్నాడు!

మరో చోట...మరో పనితో బతకలేనని కాదుకానీ...ఏమిటో ఈ ఉద్యోగానికి అలవాటు పడిపోయింది ప్రాణం!! కొత్త చోట కొత్త గూడు కట్టుకొని బతకాలంటే ఏదో...బెరుకు...ఏదో భయం!!...అంతే...

మిషనరీని చెక్ చేస్తున్నారు ఆపరేటర్లు!! ఓనర్ దగ్గర సెలవు తీసుకొని బయటకు వచ్చాడు రామ్మూర్తి!! కళ్లల్లో సన్నగా నీటి పొర కమ్ముకొంది!! 'ప్రభుత్వోద్యోగాల సంగతి నాకు తెలియదు కానీ...ప్రైవేటు యాజమాన్యాల్లో పని చేయడం నిజంగా అసిధారావ్రతమే!...ఉద్యోగి నిర్ణయం వల్ల వంద రూపాయలు లాభం వచ్చినా పెద్దగా పట్టించుకోని యాజమాన్యం-పది రూపాయలు నష్టం వస్తే ఉద్యోగినే బాధ్యుణ్ణి చేస్తుంది!!...అయితే...నీతి,నిజాయితీలను గుర్తించే వాళ్లుంటే...ఓ.. చిన్న ఆనందం!తృప్తి...అంతే!!

రామ్మూర్తి మిఠాయి షాపులోకి అడుగుపెట్టాడు!! పద్మకి ఇష్టమైన జిలేబీ కొందామని!

అతనికి మనసంతా పండుగలాగే ఉంది!!

❋

